**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.25.09.2018.**

## చీటీల మోసం చేసిన కేసులో మహిళ నిందితురాలికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని సూర్యారావుపేట**పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం నెం.246/2012 సెక్షన్ 420 ఐపిసి** కేసులో నిందితురాలైన విజయవాడ, దుర్గాఅగ్రహారంకు చెందిన కృష్ణం లక్ష్మీదేవి(51)పై ది.25.09.2018న 3వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితురాలికి మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.10,000 జరిమానా విధించడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి సూర్యారావుపేట, దుర్గాఅగ్రహారంకు చెందిన కనకాల వెంకట సురేష్(29)అను అతును ఆదే ప్రాంతానికి చెందిన పై నిందితురాలు సుమారు 13 మంది దగ్గర చీటీలను కట్టించి కట్టిన నగదును పాట దారులకు చెల్లించకుండా సుమారు రూ.20 లక్షల నగదును వారికి కట్టకుండా మోసం చేసి పారిపోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై కనకాల వెంకట సురేష్(29) సూర్యారావు పేట పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్.ఐ శ్రీ ఎన్.మురళీకృష్ణ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితురాలైన విజయవాడ, దుర్గాఅగ్రహారంకు చెందిన కృష్ణం లక్ష్మీదేవి(51)ను ది.19.02.2013న అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా 13 మంది సాక్షులను విచారించి నేరం రుజువుకావడంతో ఏపిపి శ్రీమతి జె.విజయలక్ష్మీ వాదనల మేరకు, 3వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ జి.వెంకటేశ్వర్లు గారు ది.25.09.2018న నిందితునకు మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.10,000 జరిమానా విధించడం జరిగింది.

---xx---